PRGI NO: TGTEL/26/A1984

విజన్ ప్రభ

VISION PRABHA

తెలుగు దినపత్రిక

Published from . హైదరాబాద్..నల్గొండ. సూర్యపేట. రంగారెడ్డి. విజయవాడ. గుంటూరు.

TGTEL/26/A1984 VISION PRABHA
విజన్ ప్రభ
తెలుగు దినపత్రిక
విజన్ ప్రభ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను
• ప్రాంతీయ వార్తలపై పట్టు మరియు ఆసక్తి ఉన్నవారికి ప్రాధాన్యత
• అనుభవం ఉన్నవారికి మెరుగైన అవకాశం
కావలసిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు:
98661 88619
96030 44841
నియమనిబంధనలు వర్తిస్తాయి

శనివారం మే 30, 2026 | ఎడిటర్. తూనం.వెంకటేశ్వర రావు. | సంపుటి:1 సంచిక:64 | పేజీలు 4 | వెల-2

ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త

- తెలంగాణ ఉద్యోగులకు సర్కార్ శుభవార్త
- తొలి విడతగా రూ.2,000 కోట్లు విడుదల
- డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలతో ఉత్తర్వులు
- 100 రోజుల్లో రూ.6,000 కోట్లు చెల్లింపు లక్ష్యం
- మిగిలిన రూ.4,000 కోట్లు త్వరలో విడుదల
- రిటైర్డ్ ఉద్యోగుల GPF బకాయిలు క్లియర్
- ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ సంఘాల హర్షం

హైదరాబాద్:
తెలంగాణ ఉద్యోగులకు రేవంత్ సర్కార్ శుభవార్త చెప్పింది. 100 రోజుల్లో రూ.6,000 కోట్ల బకాయిలు విడుదల చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాల నాయకులకు ఇటీవల హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో తొలి విడత రూ. 2,000 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. మిగిలిన రూ.4000 కోట్లు కూడా త్వరలోనే జమ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలు 100 శాతం ప్రభుత్వం క్లియర్ చేసింది. ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మారాలి

- సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులతోనే ఆరోగ్యం పదిలం
- ప్రజలు సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించాలి
- రైతులు పంట వ్యర్థాలను కాల్చొద్దు: మంత్రి తుమ్మల

హైదరాబాద్,మే29 :
హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఆర్గానిక్ మేళా ప్రదర్శన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్‌ను సందర్శించి, రైతులతో ముచ్చటించారు. సేంద్రియ వ్యవసాయం ప్రాధాన్యత, సాగు విధానాలు, ఎదురవుతున్న సవాళ్లపై రైతులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో సేంద్రియ వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు ఆర్గానిక్ సాగు వైపు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం మనం వినియోగిస్తున్న ఆహార పదార్థాలు రసాయనాల ప్రభావంతో కలుషితమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక దిగుబడుల కోసం అవసరానికి మించి రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించడం వల్ల నేల సారవంతత దెబ్బతింటోందని తెలిపారు. అధికంగా రసాయన ఎరువులు వినియోగించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. రసాయనాలతో పండించిన పంట ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం వల్ల ప్రజల్లో అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు కూడా ఇది ఒక కారణంగా మారుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ ఆసుపత్రులు వేగంగా విస్తరిస్తుండటానికి ప్రధాన కారణాల్లో ఆహారపు అలవాట్లు, రసాయనాల ప్రభావం కూడా ఒకటని ఆయన అభిప్రాయపడ్డారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం, ప్రజల ఆరోగ్యం రెండూ మెరుగుపడతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులు ఉత్పత్తి చేస్తున్న ఆర్గానిక్ ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

మిగతాది 2లో

తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై సుప్రీంలో విచారణ

దిల్లీ:
తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై అమీర్ అలీఖాన్, అజారుద్దీన్ దాఖలు చేసిన ఇంటర్‌లోకేటరీ అప్లికేషన్లపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. కేసు విచారణ జులై 22న చేపట్టనున్నట్టు ఇప్పటికే ప్రకటించామని ధర్మాసనం తెలిపింది.

2 లో

'క్యూర్' పరిధిలో ఫ్లాట్ల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు

హైదరాబాద్:
'క్యూర్' పరిధిలో అఫర్డబుల్ ఫ్లాట్ల నిర్మాణానికి గృహనిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి.గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎల్ఐజీ, ఎంఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు హౌసింగ్ బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

తెలంగాణ కేబినెట్‌లో భారీ మార్పులు.. ముహూర్తం ఫిక్స్!

ఢిల్లీ:
త్వరలో తెలంగాణ మంత్రివర్గ ప్రక్షాళన దిశగా కసరత్తు జరుగుతోంది. జూన్ చివరి వారంలో క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇవాళ రాహుల్ గాంధీని కలిసిన స్పీకర్ గడ్డం ప్రసాద్.. తనకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని కోరారు. మంత్రివర్గంలో చోటు కోసం అధిష్టానం చుట్టూ ఆశావహులు చక్కర్లు కొడుతున్నారు. రంగారెడ్డి

జిల్లా నుంచి కేబినెట్‌లో చోటు కోసం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఆది శ్రీనివాస్‌కు కేబినెట్ లో చోటు కల్పించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. మరోవైపు, పీసీపీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు మంత్రి పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. పని తీరు సరిగా లేని పలువురి మంత్రులకు ఉద్వాసన పలికే అవకాశం ఉందని.. హై కమాండ్ అంతర్గతంగా నివేదికలు తెప్పించుకుంటుందని టాక్. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్ల పూర్తి కావడంతో కేబినెట్‌లో కొత్త వారికి అవకాశం కల్పించే యోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది.

నీట్ పేపర్ లీక్ బాధ్యత ఎవరిది

- యూపిపిఎస్‌సిని చూసి నేర్చుకోండి
- విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆందోళనకు బాధ్యులెవరు
- నీట్ పేపర్ లీక్‌పై మరోమారు సుప్రీం ఆగ్రహం

2 లో

న్యూఢిల్లీ,మే29 :
నీట్ యూజీ పరీక్ష పేపర్ లీక్ వివాదంపై సుప్రీం కోర్టు మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పర్యవేక్షణా యంత్రాంగాలు, సంబంధిత కమిటీలు ఉన్నప్పటికీ ఇంత పెద్ద ఉల్లంఘన ఎలా జరిగిందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఇలాంటి సంఘటన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తీవ్ర మానసిక క్షోభను కలిగిస్తుందని, వారిని ఇలా నిరాశపెట్టడం సరికాదని అభిప్రాయపడింది. పేపర్ లీక్ విషయంలో లోపాలకు జవాబుదారీతనం ఉండాల్సిందేనని, అప్పటి వరకు అసలు సమస్య ఆగదని వ్యాఖ్యానించింది. అయితే, యువత ఆందోళనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటోందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీం ధర్మాసనానికి వెల్లడించారు. పరిస్థితిని ప్రధానమంత్రి కూడా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. జూన్ 21న మరోసారి నిర్వహించే నీట్-యూజీ పరీక్ష కోసం కొత్త యంత్రాంగాలను ఏర్పాటు చేశామన్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిస్పందన తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించిన సుప్రీం ధర్మాసనం.. తదుపరి విచారణను జులై రెండో వారానికి వాయిదా వేసింది.

చర్లపల్లి జైలుకు బండి భగీరథ్ తరలింపు

హైదరాబాద్,మే29 :
పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్‌కు 3 రోజుల పోలీసు కస్టడీ విచారణ ముగిసింది. 3 రోజుల పోలీస్ కస్టడీ గడువు ముగియడంతో విచారణ తర్వాత మల్కాజిగిరి కోర్టులో హాజరు పర్చారు. అనంతరం కోర్టు ఆదేశాలతో చర్లపల్లి జైలుకు తరలించారు. ప్రధానంగా బాధితురాలితో ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, స్నాప్‌చాట్‌లలో చాటింగ్‌లకు సంబంధించి కొన్ని ఆధారాలను పోలీసులు ఇప్పటికే సేకరించారు. వాటి ఆధారంగానే భగీరథ్‌ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది.

క్యూర్ పరిధిలో పేదలు సంతృప్తి చెందేలా ఇళ్ల డిజైన్

- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,మే29 :
పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు సౌకర్యవంతమైన, భద్రమైన, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఇళ్లను నిర్మించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. పట్టణాల్లో జీవించే పేదవాడికి తన జీవనోపాధికి ఇబ్బంది లేకుండా గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి విజన్‌కు అనుగుణంగా అర్బన్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

మిగతాద్ది 2 లో

ఉచిత కరెంట్ ఎగవేసే పన్నాగం

- కాంగ్రెస్ తీరుపై హరీష్ రావు ఆగ్రహం

2 లో

హైదరాబాద్,మే29 :
రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదు. 3 గంటల కరెంట్ చాలని ఈఆర్‌సీ ఎదుట కాంగ్రెస్ నేత, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే , అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుడు వ్యాఖ్యలు రేవంత్ ప్రభుత్వ రైతు వ్యతిరేక ముఖాన్ని బట్టబయలు చేశాయని పేర్కొన్నారు. అమెరికా వేదికగా రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను ఇప్పుడు అమలు చేసే దిశగా కుట్రలు జరుగుతున్నాయని వెల్లడించారు.

2లో..

'బీజేపీ యాత్రతోనే మంత్రులు కల్లాల బాట పట్టారు'

- 80% ధాన్యం ఇంకా కల్లాల్లోనే ఉందని విమర్శ
- రైతులే గన్నీ బ్యాగులు, ఖర్చులు భరిస్తున్నారు
- రేవంత్ హామీలు అమలు కావట్లేదని ఆరోపణ
- యూరియా పంపిణీలో రైతులకు ఇబ్బందులు
- ధాన్యం కొనుగోళ్లపై చర్చకు సిద్ధం: బీజేపీ
- పెట్రోల్, డీజల్‌పై వ్యాట్ తగ్గించాలని డిమాండ్
- రైతు మరణాలపై ప్రభుత్వం స్పందించలేదని విమర్శ

హైదరాబాద్:
ధాన్యం కొనుగోళ్లపై కాంగ్రెస్ నేతలు అబద్ధాలు చెబుతున్నారని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో రైతు గోసం-బీజేపీ భరోసా పేరుతో రైతాంగం పడుతున్న బాధలను తెలుసుకునేందుకు యాత్ర చేపట్టామని, నాలుగురోజుల పాటు అనేక జిల్లాల్లో పర్యటించి.. రైతాంగం ఆర్తనాదాలు విన్నామన్నారు. బీజేపీ పోరాటం చేయగానే.. ప్రభుత్వం సమీక్షలు, జిల్లాల్లో కల్లాల బాట పడుతుందని ఎద్దేవా చేశారు.

గురుకులాల్లో సీట్ల భర్తీకి భారీ స్పందన

- ఫేజ్-1లోనే 18,401 సీట్లు భర్తీ
- అణగారిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య
- సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2లో..

హైదరాబాద్,మే29
తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి సైనిక పాఠశాలలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, నాన్-సీఓఈ మరియు ఒకేషనల్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలను శుక్రవారం డా.బి . అర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విడుదల చేశారు.

కాసర్ల పద్మకు కెటిఆర్ నివాళి

- పార్థివ దేహం వద్ద పుష్పాంజలి

02

రాజన్నసిరిసిల్ల,మే29
సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 27వ వార్డు కౌన్సిలర్ కాసర్ల పద్మ పార్థివదేహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళు లర్పించారు. గుండెపోటుతో కాసర్ల పద్మ మరణించారనే వార్త తెలియగానే హుటాహుటిన హైదరాబాద్ నుంచి బయల్దేరి ఆయన సిరిసిల్లకు వచ్చారు.

నీట్ పేపర్ లీక్ బాధ్యత ఎవరిది

మొదటిపేజీ తరువాయి
నీట్ పేపర్ లీక్ ఉదంతంపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై(ఎన్‌టీఏ) పలు ప్రశ్నలు సంధించింది. ఇన్ని నిఘా వ్యవస్థలు, కమిటీలు ఉన్నా పేపర్ ఎలా లీకైందని ప్రశ్నించింది. యూపీఎస్సీలో ఇలాంటి ఉదంతాలు ఎప్పుడూ వెలుగుచూడలేదని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. యూపీఎస్సీని చూసి నేర్చుకోవాలని ఎన్‌టీఏకు సూచించింది. నీట్ వ్యవస్థ ప్రక్షాళనకు కేంద్రం ఏర్పాటు చేసిన హైలెవెల్ కమిటీ చైర్మన్, ఇస్రో మాజీ చీఫ్ డా. రాధాకృష్ణన్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌టీఏ, డా. రాధాకృష్ణన్ దాఖలు చేసిన అఫిడవిట్‌లను సర్వోన్నత న్యాయస్థానం పరిశీలించింది. కేంద్రం తన ఎఫిడవిట్ దాఖలు చేసేందుకు న్యాయస్థానం అదనపు గడువు ఇచ్చింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నరసింహ మాట్లాడుతూ పేపర్ లీక్‌కు ఆస్కారం కల్పించిన పరిస్థితులు ఏమిటని డా. రాధాకృష్ణన్‌ను కోర్టు ప్రశ్నించారు. గతంలో అనేక రక్షణలను ఏర్పాటు చేసినా పేపర్ లీక్ ఎలా అయ్యిందని అన్నారు. ఇందుకు డా. రాధాకృష్ణన్ బదులిస్తూ పేపర్ సెట్టింగ్ పక్రియలో సమస్య ఉందని అన్నారు. ప్రస్తుతం ఆ లోపాలను సరిదిద్ది వ్యవస్థను మరింత బలోపేతం చేశామని అన్నారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి సమస్య తలెత్తకుండా గతంలో మొత్తం 101 సూచనలు చేశామని చెప్పారు. వాటిల్లో 60 తాత్కాలిక సూచనలను 2025-26 పరీక్ష కోసం ప్రత్యేకంగా రూపొందించినట్టు చెప్పారు. ఇతర మార్గదర్శకాలు కూడా త్వరలో పూర్తిస్థాయిలో అమలవుతాయని చెప్పారు. మరోసారి ఇలాంటివి జరగవని ధీమా వ్యక్తం చేశారు. సంస్కరణలే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కేవలం సంస్కరణలతో పరిస్థితి చక్కబడదని కోర్టు వ్యాఖ్యానించింది. తప్పు జరిగినప్పుడు బాధ్యత ఎవరిదనే దానిపై స్పష్టత ఉండాలని పేర్కొంది. బాధ్యత ఎవరు తీసుకుంటారనేది తేల్చకుండా ఎన్ని కమిటీలు, మీటింగ్‌లు ఏర్పాటు చేసిన ఫలితం ఉండదని వ్యాఖ్యానించింది. ఇక ఈ అంశంపై సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ పేపర్ లీక్‌పై విచారణ జరుగుతోందని అన్నారు. జూన్ 21 నాటి పరీక్ష నిర్వహణ కోసం కొత్త వ్యవస్థలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. ప్రధాని స్వయంగా ఈ అంశాన్ని పర్యవేక్షిస్తున్నారని కోర్టుకు తెలిపారు.

'బీజేపీ యాత్రతోనే మంత్రులు కల్లాల బాట పట్టారు'

మొదటిపేజీ తరువాయి
ధాన్యం కొనుగోళ్లు 80 శాతం పూర్తి అయ్యాయని ముఖ్యమంత్రి చెప్పారు. మా పర్యటనలో 80 శాతం ధాన్యం కుప్పలు పేరుకుపోయి కనిపించాయి. మంత్రులు ఇవే సమీక్షలు, పర్యటనలు ముందే చేస్తే బాగుండేది కదా?, ఇసుక, సిమెంట్ లారీలను ముందే ఆపి ధాన్యం సేకరణ ఎందుకు చేయలేదు. రైతులే గన్నీ బ్యాగులు కొనే పరిస్థితి. లారీ, హమాలీల ఖర్చు రైతే ఇస్తున్నాడు.. రైతాంగం శ్రమను ఈ విధంగా దోపిడీ చేస్తున్నారు. చివరి గింజ వరకు కొనే బాధ్యత నాది అని ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోలు చేతకాకపోతే దిగిపోమ్మని గత సీఎం కేసీఆర్ ను డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు ఎందుకు కొనుగోలు చేయడం లేదు. గద్దెనెక్కగానే రేవంత్ రెడ్డి గద్దలెక్క మారిపోయారు.
ఓటు బ్యాంకు కోసమే రైతులను వాడుకుంటున్నారు. కేంద్రం ఇచ్చిన యూరియాను కూడా సక్రమంగా ఇవ్వకుండా.. యాప్ పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నారు. తుమ్మల నాగేశ్వరరావు వయసు మీరి, బుద్ధి మందగించింది కాబట్టే బీజేపీని విమర్శిస్తున్నారు. మంత్రి పదవుల కోసం, సూట్ కేసులు మోయడానికి కాంగ్రెస్ నేతలు ఢిల్లీ యాత్రలు చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లపై బహిరంగ చర్చకు సిద్ధం.. మంత్రులు ఉత్తమ్, తుమ్మల చర్చకు వస్తారా?, బీజేపీ యాత్ర చేస్తే కాంగ్రెస్ ఎందుకు భయపడుతుంది.
మంత్రి పొన్నం ప్రభాకర్ కు పెట్రోల్ డీజల్ పై అవగాహన లేదు. పెట్రోల్ డీజల్ పై 30 శాతం వ్యాట్ ను ఎందుకు ముఖ్యమంత్రి తగ్గించడం లేదు. రైతు వడదెబ్బతో చనిపోతే మంత్రులు వెళ్లి పరామర్శించారా?.. ఎక్స్ గ్రేషియా ప్రకటించారా?, సన్ ఫ్లవర్, శెనిగలు కొంటున్నామని తుమ్మల చెబుతున్నారు.. మీ కౌంటర్ ఎక్కడ పెట్టారో చూపించాలి. రేవంత్ రెడ్డికి అడ్మినిస్ట్రేషన్ కంట్రోల్ లేదు. రాష్ట్రంలో దోపిడి రాజ్యం నడుస్తోంది. కేంద్రం కొనుగోళ్లు చేయలేకపోతే.. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్లు చేయలేదా?' అని ప్రశ్నించారు.

'క్యూర్' పరిధిలో ఫ్లాట్ల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు

మొదటిపేజీ తరువాయి
దిగువ, మధ్య తరగతి కోసం లక్ష ఫ్లాట్లు నిర్మించనుండగా.. పైలట్ ప్రాజెక్టు కింద 12 వేల ఫ్లాట్ల నిర్మాణానికి హౌసింగ్ బోర్డుకు అనుమతి ఇచ్చారు. ఎల్ఐజీ ఫ్లాట్లకు భూమి యూడీఎస్, రూ.5 లక్షల సబ్సిడీ ఇవ్వనున్నారు. హౌసింగ్ బోర్డు, దిల్, రాజీవ్ స్వగృహ, ప్రభుత్వ భూముల్లో ఫ్లాట్ల నిర్మాణం చేపట్టనున్నారు.

తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై సుప్రీంలో విచారణ

మొదటిపేజీ తరువాయి
గత విచారణలో కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చారని అజారుద్దీన్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. గతంలో గవర్నర్ తనపేరు సూచించి.. తర్వాత నిర్ణయం మార్చుకున్నారని అమీర్ ఖాన్ తెలిపారు. మంత్రివర్గ నిర్ణయం ప్రకారం జరిగిన దానికి గవర్నర్ ఏం చేస్తారని ఈ సందర్భంగా ధర్మాసనం ప్రశ్నించింది. ఇరువురి అప్లికేషన్లను ప్రధాన కేసుతోనే విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. రెండు అప్లికేషన్లపై ప్రతివాదులకు నోటీసులు జారీసిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణ జులై 22కి వాయిదా వేసింది.

ఉచిత కరెంట్ ఎగవేసే పన్నాగం

మొదటిపేజీ తరువాయి
పొలం అంటే ఏమిటో.. బోరు ఆగిపోతే పంట ఎలా ఎండిపోతుందో.. రైతు రాత్రింబవళ్లు ఎలా కష్టపడుతాడో తెలియని వాళ్లు మాత్రమే 3 గంటల కరెంట్ చాలని మాట్లాడతారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ ఇచ్చి తెలంగాణ వ్యవసాయాన్ని దేశానికి ఆదర్శంగా నిలబెట్టిందని, కాంగ్రెస్ మాత్రం అదే రైతును మళ్లీ చీకట్లలోకి నెట్టే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రుణమాఫీని అటకెక్కించారని, రైతు బంధు బంద్ చేశారని, పంట బోనస్ బోగస్ చేశారని మండి పడ్డారు. ఎరువుల సరఫరాలో ఫెయిల్ అయ్యారు. పంట కొనుగోళ్లు చేయక రైతుల ప్రాణం తీస్తున్నారని విమర్శించారు. ఇవి చాలదన్నట్లు కేసీఆర్ ఎంతో శ్రమించి అమలు చేసిన 24 గంటల కరెంట్‌ను ప్రణాళిక ప్రకారం ఖతం పట్టిస్తున్నారని ఆరోపించారు. రైతు డిస్కం వెనుక దాగి ఉన్న కాంగ్రెస్ అసలు కుట్ర ఇదేనా? అంటూ అనుమానాలు వ్యక్తం చేశారు. కరెంట్ కోతలతో, రైతులకు వాతలు పెట్టాలని చూస్తున్న రేవంత్ కుట్రలను యావత్ తెలంగాణ రైతాంగం గమనిస్తోందని, రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉందని జోస్యం చెప్పారు.

క్యూర్ పరిధిలో పేదలు సంతృప్తి చెందేలా ఇళ్ల డిజైన్

మొదటిపేజీ తరువాయి
క్యూర్ పరిధిలోని 24 నియోజక వర్గాల్లో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణానికి ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి రూపొందించిన పలు నమూనా డిజైన్లను పరిశీలించి పలు కీలక మార్పులు, సూచనలు చేశారు. రానున్న 40 నుండి 50 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. కేవలం ఇళ్లు కట్టడం మాత్రమే కాదు,భవిష్యత్ తరాలకు అనుకూలంగా ఉండే విధంగా డ్రైనేజీ వ్యవస్థ, పార్కింగ్, వాణిజ్య అవసరాలు, ప్రజల జీవనశైలిని దృష్టిలో పెట్టుకొని సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. స్థానిక పరిస్థితులను బట్టి అవసరమైతే 10 అంతస్తుల వరకు భవనాలు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.
హాల్, బెడ్‌రూమ్, కిచెన్, బాత్‌రూమ్ వంటి విభాగాల పరిమాణాల రూపకల్పనలో వాస్తు అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పేద కుటుంబాలు సంతోషంగా, ఆత్మగౌరవంతో జీవించేలా ప్రతి డిజైన్ ఉండాలన్నారు. పార్కింగ్‌తో పాటు షాపుల ఏర్పాటుకు కూడా అవకాశం కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని, ఆ నియోజకవర్గ ప్రజలకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రజలు తమ ఉపాధి, జీవన విధానాలకు దూరం కాకుండా నివాసాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించిన అనంతరం తుది డిజైన్లను ఖరారు చేసి, యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించేలా రోజువారీ కార్యాచరణ రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి పేద కుటుంబానికి సొంతింటి భద్రత కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచే అర్బన్ హౌసింగ్ మోడల్‌ను తీసుకొస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

గురుకులాల్లో సీట్ల భర్తీకి భారీ స్పందన

మొదటిపేజీ తరువాయి
సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యను సామాజిక మార్పుకు ప్రధాన సాధనంగా భావిస్తూ పేద, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను పూర్తిగా ఉచితంగా అందించేందుకు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. గురుకుల విద్యాసంస్థలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చారిత్రాత్మక చర్యలు తీసుకుంటోందన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ 5న ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేయగా, ఏప్రిల్ 6 నుంచి మే 25 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 45,357 దరఖాస్తులు అందగా, అందులో ఓఖఅ గ్రూప్‌కు 21,447, ఃతిఖఅ గ్రూప్‌కు 17,400, ఓఇఅ, అఇఅ, ఊఇఅ గ్రూపులకు కలిపి 6,510 దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు.
ాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల విద్యాసంస్థల్లో మొత్తం 19,740 సీట్లు అందుబాటులో ఉండగా, మే 15న 117 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 39,052 మంది విద్యార్థులు హాజరై 86.09 శాతం హాజరు నమోదైనట్లు వెల్లడించారు. ఫేజ్-1 అడ్మిషన్లలోనే మొత్తం 18,401 సీట్లు భర్తీ కావడం గురుకులాలపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఇంకా 1,339 సీట్లు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు.

కాసర్ల పద్మకు కెటిఆర్ నివాళి

మొదటిపేజీ తరువాయి
అనంతరం కాసర్ల పద్మ నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కాసర్ల పద్మకు ఘనంగా నివాళులర్పించారు. కాసర్ల పద్మ 2020లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటి మున్సిపల్ ఎన్నికల్లో 27వ కౌన్సిలర్‌గా పోటీ చేసినప్పటికీ ఆమె ఓడిపోయారు. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. పది రోజుల కిందట కాసర్ల పద్మ అనారోగ్యానికి గురయ్యారు. దీంతో కుటుంబసభ్యులు ఆమెను కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతున్న సమయంలో గుండెపోటు రావడంతో ఆమె మరణించారు. పద్మ
మృతి పట్ల బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్, పాలకవర్గం, పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. కాగా, ఆమెకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మారాలి

మొదటిపేజీ తరువాయి
సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతుల నుంచి వినియోగదారులు నేరుగా ఉత్పత్తులను కొనుగోలు చేయాలని సూచించారు. ప్రజలు ఎంత ఎక్కువగా ఆర్గానిక్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తే, అంత ఎక్కువగా రైతులు సేంద్రియ సాగు వైపు ఆకర్షితులవుతారని, తద్వారా ఆరోగ్యకరమైన ఆహార వ్యవస్థ ఏర్పడుతుందని తెలిపారు. రైతులు, వినియోగదారులు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తేనే సమాజానికి ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందించగలమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. అలాగే రైతులు పంట వ్యర్థాలను పొలాల్లో కాల్చకుండా వాటిని సేంద్రియ ఎరువుల తయారీలో వినియోగించాలని సూచించారు. పంట అవశేషాల దహనం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు నేలలోని సూక్ష్మజీవులు నశిస్తాయని, ఇది భూమి సారంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని మంత్రి తెలిపారు. రైతులు పంట వ్యర్థాలను సద్వినియోగం చేసుకుంటూ సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని పిలుపునిచ్చారు.

33 శాతం రిజర్వేషన్లు చారిత్రక నిర్ణయం టిడిపి సంస్కరణలకు ఎప్పుడూ ముందుంటుంది

- హోంమంత్రి వంగలపూడి అనిత

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ధైర్యంగా ప్రకటించిన పార్టీ తెదేపా అని మంత్రి వంగలపూడి అనిత అన్నారు. రిజర్వేషన్లపై చట్టం అమల్లోకి రాకపోయినా పార్టీ నిర్ణయం తీసుకుందని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. ఎన్టీఆర్ హయాంలో మహిళలకు ఆత్మగౌరవం.. చంద్రబాబు హయాంలో వారి ఆర్థిక గౌరవం పెరిగాయి. కోటి మంది మహిళలతో డ్వాక్రా సంఘాలు విరాజిల్లుతున్నాయి. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అంశం 33 ఏళ్లుగా నానుతోంది. మహానాడును మహిళలకు అంకితం చేస్తున్నట్లుగా స్త్రీశక్తి థీమ్‌తో నిర్వహించారు. మహిళా రిజర్వేషన్లపై చట్టం అమల్లోకి రాకపోయినా పార్టీ నిర్ణయం తీసుకుందని అనిత అన్నారు. పార్లమెంటు చట్టంతో సంబంధం లేకుండా మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నది తమ పార్టీ నిర్ణయమని స్పష్టం చేశారు. లోకేశ్ చేసిన ఈ ప్రతిపాదనపై పార్టీలో మరింత చర్చ చేసి 2029 ఎన్నికలనాటికి తప్పకుండా అమల్లోకి తెస్తామన్నారు. దీనికి అనుగుణంగా నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామని తెలిపారు. 33 శాతం మహిళా రిజర్వేషన్లపై ఇతర పార్టీల నిర్ణయాలపై తాము మాట్లాడమని తెలిపారు.

తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల వెబ్‌సైట్‌లో అందుబాటులోకి ఫలితాలు

తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల అయ్యాయి. మాసాబ్ ట్యాంక్ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో శుక్రవారం ఉన్నత విద్యా మండలి చైర్మన్, ప్రొఫెసర్ బాలక్రిష్ణ రెడ్డి ఫలితాలను విడుదల చేశారు. ఈసెట్‌లో మొత్తం 16,726 మంది అభ్యర్థులు (93.60 శాతం) క్వాలిఫై అయ్యారు. ఈ సందర్భంగా బాలక్రిష్ణ రెడ్డి మాట్లాడుతూ.. త్వరలోనే కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల చేస్తామని చెప్పారు. జూలై మొదటి వారంలో క్లాసెస్ ప్రారంభం అవుతాయని తెలిపారు. ఫీజులు గత ఏడాది మాదిరిగానే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగారం, ఈసెట్ కన్వీనర్ ప్రొ.చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు. దీంతో రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ ప్రవేశాలకు ఎదురుచూస్తున్న విద్యార్థుల నిరీక్షణకు తెరపడింది. మే 15న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్ష ఫలితాలు, విద్యార్థుల మార్కుల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. డిప్లొమా(పాలిటెక్నిక్), బీఎస్సీ(మ్యాథమెటిక్స్) పూర్తిచేసిన విద్యార్థులకు నేరుగా బీటెక్, బీఫార్మసీ కోర్సుల ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాలు కల్పించేందుకు ఈ పరీక్షను ఏటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ఫలితాల విడుదల నేపథ్యంలో ఇంజినీరింగ్ కాలేజీల్లో చేరాలనుకునే విద్యార్థుల్లో సందడి నెలకొంది. పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ ఫలితాలను, ర్యాంక్ కార్డులను అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీ, రిజిస్ట్రేషన్ నంబర్‌ను నమోదు చేసి స్క్రీన్‌పై ఫైనల్ ర్యాంక్‌ను చూసుకోవచ్చని ఉన్నత విద్యా మండలి అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే కొద్ది రోజుల్లోనే కేటగిరీల వారీగా కౌన్సెలింగ్ తేదీలు, సర్టిఫికేట్ వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్ల నమోదుకు సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రకటించనుంది. అడ్మిషన్ల పక్రియ ముగిసే వరకు విద్యార్థులు తమ ర్యాంక్ కార్డులను, హాల్ టికెట్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని
విద్యాశాఖ అధికారులు సూచించారు. కౌన్సెలింగ్‌కు సంబంధించి అప్‌డేట్ల కోసం విద్యార్థులు నిరంతరం అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలించాల్సిందిగా కోరారు.

పుణె జిల్లాలో కల్తీ మద్యం విషాదం కల్తీ మద్యానికి 11మంది మృత్యువాత

- ఆందోళనకరంగా పలువురి పరిస్థితి

మరోమారు కల్తీ మద్యం కాటేసింది. మహారాష్ట్రలోని పుణె జిల్లాలో కల్తీ మద్యం విషాదం చోటుచేసుకుంది. పుణె, పింప్రి-చింఛ్వాడ్ జంట నగరాల్లో ఇప్పటివరకు 11 మంది మరణించినట్లు అధికారులు వెల్లడించారు. పలువురు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. బాధితుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. లోకల్ మద్యం సేవించిన అనంతరం బాధితులు ఒక్కసారిగా వాంతులు, కంటిచూపు మందగించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలతో కుప్పకూలినట్లు సమాచారం. వెంటనే వారిని సమీప ఆస్పత్రులకు తరలించినప్పటికీ పలువురు చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఘటనపై స్పందించిన మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కల్తీ మద్యం తయారీ, విక్రయాల్లో పాల్గొన్నవారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని సూచించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఇప్పటివరకు ఇద్దరు నిందితులను అధికారికంగా అరెస్ట్ చేసినట్లు పింప్రి ఏసీపీ సచిన్ హిరే వెల్లడించారు. వీరిద్దరూ మద్యం సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

'క్యూర్' పరిధిలో అఫర్డబుల్ ఫ్లాట్ల నిర్మాణం

'క్యూర్' పరిధిలో అఫర్డబుల్ ఫ్లాట్ల నిర్మాణానికి గృహనిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి.గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎల్ఐజీ, ఎంఐజీ ఎ÷-లాట్లు నిర్మించేందుకు హౌసింగ్ బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దిగువ, మధ్య తరగతి కోసం లక్ష ఫ్లాట్లు నిర్మించనుండగా.. పైలట్ ప్రాజెక్టు కింద 12 వేల ఫ్లాట్ల నిర్మాణానికి హౌసింగ్ బోర్డుకు అనుమతి ఇచ్చారు. ఎల్ఐజీ ఫ్లాట్లకు భూమి యూడీఎస్, రూ.5 లక్షల సబ్సిడీ ఇవ్వనున్నారు. హౌసింగ్ బోర్డు, దిల్, రాజీవ్ స్వగృహ, ప్రభుత్వ భూముల్లో ఫ్లాట్ల నిర్మాణం చేపట్టనున్నారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై విచారణ

తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై అమీర్ అలీఖాన్, అజారుద్దీన్ దాఖలు చేసిన ఇంటర్‌లోకేటరీ అప్లికేషన్లపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. కేసు విచారణ జులై 22న చేపట్టనున్నట్టు ఇప్పటికే ప్రకటించామని ధర్మాసనం తెలిపింది. గత విచారణలో కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చారని అజారుద్దీన్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. గతంలో గవర్నర్ తనపేరు సూచించి.. తర్వాత నిర్ణయం మార్చుకున్నారని అమీర్ ఖాన్ తెలిపారు. మంత్రివర్గ నిర్ణయం ప్రకారం జరిగిన దానికి గవర్నర్ ఏం చేస్తారని ఈ సందర్భంగా ధర్మాసనం ప్రశ్నించింది. ఇరువురి అప్లికేషన్లను ప్రధాన కేసుతోనే విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. రెండు అప్లికేషన్లపై ప్రతివాదులకు నోటీసులు జారీసిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణ జులై 22కి వాయిదా వేసింది.

పెరటికోళ్ల పెంపకానికి నిధులు మంజూరు

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక మహిళ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఐకేపీ ఆధ్వర్యంలో కరకగూడెం మండలంలోని 27 గ్రామ సమాఖ్యలలోని 275 మంది సభ్యులకు రూ.5.50 లక్షలు పెరటి కోళ్ల పెంపకం నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులకు సంభందించిన చెక్కును శుక్రవారం మండల కేంద్రంలోని టీజీబీ బ్యాంక్ కార్యాలయంలో బ్యాంక్ మేనేజర్ ఎన్.గిరిబాబు, ఐకేపీ ఏపీఎం బండి వినోద్ క్రాంతి గ్రూప్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎపీఎం వినోద్ క్రాంతి మాట్లాడుతూ.. పెరటికోళ్ల పెంపకంతో మహిళలు దినదిన అభివృద్ధి చెందుతూ ఆర్థికంగా కుటుంబానికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు పోలెబోయిన విజయలక్ష్మి, సత్యనారాయణ, అకౌంటెంట్ ప్రీతి, సమాఖ్య ప్రతినిధి మహేశ్వరి పాల్గొన్నారు.

సోయా ఉత్పత్తుల తయారీ కేంద్రం ప్రారంభం

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత , గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలల్లో భాగంగా శుక్రవారం ఇంద్రవెల్లి మండల కేంద్రం ఐకేపీ కార్యాలయ ప్రాంగణంలో మహిళా సంఘాలు, గుడిహత్నూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సోయా ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని శాసనసభ్యులు వెడ్మ బొజ్జుపటేల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సోయాబీన్ పంట సాగు విస్తృతంగా ఉన్నప్పటికీ, స్థానిక ప్రాసెసింగ్ యూనిట్లు తక్కువగా ఉండటం వల్ల రైతులు, మహిళలు ఆశించిన స్థాయిలో లబ్ధి పొందలేకపోతున్నారని గుర్తించి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతర్జాతీయ సంస్థ ఇక్రిశాట్ సాంకేతిక భాగస్వామ్యంతో రూ. 30 లక్షల వ్యయంతో ఈ సోయా ప్రాసెసింగ్ యూనిట్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. ప్రారంభ బాల్య అభివృద్ధి పై అవగాహన కల్పిస్తూ గర్భధారణ సమయం నుంచి శిశువుకు రెండు సంవత్సరాలు నిండే వరకు ఉండే 1000 రోజులు జీవితానికి బలమైన పునాది వంటివని తెలిపారు. ఈ కాలంలో పిల్లల ఎదుగుదల కోసం పోషకాహారం, ఆరోగ్యం, ప్రారంభ విద్య, స్పందనాత్మక సంరక్షణ, భద్రత, తల్లిదండ్రుల శ్రేయస్సు అనే 6 సూత్రాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో రవీందర్ రాథోడ్, డీడబ్ల్యూవో మిల్కా, జడ్పీ సీఈవో రవి, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ ముకాడే ఉత్తమ్, సర్పంచ్ రాథోడ్ మోహన్ సింగ్, ఎంపీడీవో జీవన్ రెడ్డి, ఐకేపీ ఏపీఎం మంజుల, మహిళా సంఘాల ప్రతినిధులు, ఐకేపీ సీసీలు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గిన్నిస్ వరల్డ్ రికార్డుకు ఎంపిక .ప్రశశీసా పత్రం అందుకుంటున్న విద్యార్థులు.

నడిగూడెం మే 29 (విజన్ ప్రభ)

:నడిగూడెం: గంటసేపు కీబోర్డు ఆపకుండా వాయిస్తూ ప్రతిభను చాటుకున్న మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన ఇరువురు విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డుకు ఎంపికయ్యారు. కొత్తపల్లి సురేష్, మహేశ్వరి దంపతుల కుమారులు సహస్ ప్రిన్స్, సుమ సహస్ ప్రిన్స్ ఎంపికయ్యారు. సహస్ అరవ తరగతి, సుమ నాలుగో తరగతి చదువుతున్నారు. హల్లెల్ మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన సందర్భంగా శుక్రవారం హైదరాబాదులో విక్టరీ ఆడిటోరియంలో గిన్నిస్ అచీవర్స్ మీట్ జరిగింది. ఈ మీట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. 22 దేశాల నుండి 2000

మంది కీబోర్డు వాయిద్యాలు గంటపాటు కీబోర్డు ఆపకుండా వాయించారు. ఇందులో 777 మంది విద్యార్థులు ప్రతిభను చూపి వరల్డ్ గిన్నిస్ రికార్డుకు ఎంపికయ్యారు. మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన ఇరువురు విద్యార్థులు కూడా ఎంపిక కావడంతో స్కూల్ వ్యవస్థాపకులు అగస్టీన్ దండింగి వారికి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. సర్టిఫికెట్లు కూడా ఇచ్చారు. బాల్యం నుండే మంచి ప్రతిభావంతులుగా తయారు చేయాలనే కోరికతో తమ పిల్లలకు మొదటి నుంచి ప్రాక్టీసు చేయించగా గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించారని పిల్లల తల్లిదండ్రులు అన్నారు. ఈ సందర్భంగా వారిని గ్రామస్తులు, బంధువులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

అనుమతులు లేవు.. పార్కింగే లేదు: నిబంధనలు తుంగలో తొక్కి 'బ్యాంక్విట్ హాల్' ప్రారంభం!

- నాగారం మున్సిపల్ అధికారుల తీరుపై స్థానికుల తీవ్ర ఆగ్రహం
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా కదలని యంత్రాంగం
- మాస్టర్ ప్లాన్ రోడ్డును మింగేసినా చర్యలేవీ అంటూ ప్రశ్నల వర్షం

నిబంధనలు సామాన్యుడికేనా.. బడా బాబులకు వర్తించవా? అంటూ నాగారం మున్సిపాలిటీ అధికారుల తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. నాగారం డివిజన్ సత్యనారాయణ కాలనీ, స్ట్రీట్ నెంబర్ 5 లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మించిన "హ్యాపీ మూమెంట్ బ్యాంక్విట్ హాల్"ను అట్టహాసంగా ప్రారంభించడంపై కాలనీవాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల రాబోయే రోజుల్లో ట్రాఫిక్, శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని ఆందోళన చెందుతున్నారు.

మాస్టర్ ప్లాన్ రోడ్డులోనే నిర్మాణం?

స్థానికుల కథనం ప్రకారం.. సదరు బ్యాంక్విట్ హాల్‌ను మాస్టర్ ప్లాన్ ప్రకారం ఉన్న 100 ఫీట్ల రోడ్డు స్థలంలో

నిర్మించినట్లు ఆరోపిస్తున్నారు. ఒక కమర్షియల్ హాల్ నిర్మించాలంటే దానికి సరిపడా పార్కింగ్ స్థలం ఉండాలనే కనీస నియమ నిబంధనలను కూడా ఇక్కడ పాటించలేదని, అసలు ఎలాంటి పార్కింగ్ స్థలం లేకుండా ఈ హాల్‌ను ఎలా ప్రారంభిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ ఫంక్షన్లు జరిగితే వచ్చే వాహనాలన్నీ రోడ్డుపైనే నిలపాల్సి వస్తుందని, దీనివల్ల కాలనీవాసుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫిర్యాదులు బుట్టదాఖలు.. అధికారుల మామూళ్ల మత్తు?

"అక్రమంగా వెలిసిన ఈ బ్యాంక్విట్ హాల్‌పై సంబంధిత మున్సిపాలిటీ అధికారులకు స్థానికులు పలుమార్లు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అంతటితో ఆగకుండా కలెక్టరేట్‌లో జరిగే 'ప్రజావాణి'లోనూ ఫిర్యాదులు అందించారు. అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు

వ్యవహరిస్తున్నారంటే దీని వెనుక ఉన్న అంతర్యమేమిటి?"

కాలనీ వాసులు

టాక్స్ ఎలా వసూలు చేస్తున్నారు?

అసలు అనుమతులే లేని ఈ భవనానికి మున్సిపాలిటీ వారు ఏ ప్రాతిపదికన పన్ను విధిస్తున్నారని కాలనీవాసులు నిలదీస్తున్నారు. ఈ భవనానికి డొమెస్టిక్ (ఇంటి) పన్ను వసూలు చేస్తున్నారా లేక కమర్షియల్ (వాణిజ్య) పన్ను వసూలు చేస్తున్నారా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చట్టవిరుద్ధమైన ఈ నిర్మాణంపై తక్షణమే స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఈ అవినీతి వ్యవహారంపై ఉన్నతాధికారులకు మరియు లోకాయుక్తకు ఫిర్యాదు చేస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నవజాత శిశువు మృతదేహం లభ్యం -- కేసు నమోదు

- నాగారం విజయపురి కాలనీలో 1--2 రోజుల వయస్సు గల మగ శిశువు మృతదేహం గుర్తింపు.. పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలింపు.. బి ఎన్ ఎస్ 93 కింద కేసు నమోదు.

ఈ రోజు కీసర పోలీస్ స్టేషన్‌లో ఒక ఓథెర్ బిఎన్ఎస్ కేసు నమోదు చేయబడినది. కేసు వివరాలు ఇలా ఉన్నాయి.తేదీ: 28.05.2026 న మధ్యాహ్నం సుమారు 02:00 గంటల సమయంలో, కీసర పోలీస్ స్టేషన్‌కు చెందిన పి.సి. చి. జంగయ్య (పీసీ 6787), ప్రస్తుతం

పెట్రోల్ మొబైల్-2 ఇన్‌చార్జ్ విధులు నిర్వహిస్తున్న సమయంలో, డయల్-100 ద్వారా తిరుమల శెట్టి సోమరాజు నుండి సమాచారం అందింది. నాగారం, విజయపురి కాలనీ, రోడ్ నెం.4 లోని ధోబీఘాట్ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు 1--2 రోజుల వయస్సు గల నవజాత శిశువును తెలుపు రంగు కవర్‌లో వదిలివెళ్లారని, అక్కడ నుండి దుర్వాసన వస్తోందని సమాచారం ఇచ్చారు.

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా, నవజాత మగ శిశువు మృతదేహం కనిపించింది. అనంతరం అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని శిశువును పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. తరువాత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కీసర పోలీస్ స్టేషన్‌లో సీర్ .చీశీ.497/2026 యూ /స్ 93 బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేయబడింది. ఈ కేసులో ఫైర్ నమోదు చేసిన అధికారి బి. నాగరాజు, ఎస్.ఐ.పీ కాగా, దర్యాప్తు అధికారి కె. శ్రీనివాస్, ఎస్.ఐ.పీ. గుర్తుతెలియని వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.

కొల్తూరు వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

- రైతులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కొల్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ సుగుణా బాయి, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ భిక్షం తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కొనుగోలు కేంద్రంలోని సౌకర్యాలు, ధాన్యం నాణ్యతను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూకాలు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చే రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని సూచించారు.

తూకం ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా

పారదర్శకంగా వ్యవహరించాలని, తూకం పూర్తయిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. టార్పాలిన్లు అందుబాటులో ఉంచడంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర రైతులకు అందేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. నిబంధనల ప్రకారం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మరియు రైతులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరం క్రీడాకారులకు అల్పాహారం పంపిణీ.

నడిగూడెం మే 29 (విజన్ ప్రభ) :

నడిగూడెం బాస్కెట్బాల్ జాతీయ కోచ్ హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న నడిగూడెం గ్రామానికి చెందిన షేక్ ఇసాక్ నడిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో వేసవి కబడ్డీ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు శుక్రవారం

అల్పాహారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలన్నారు కబడ్డీలో క్రీడాకారులకు ఉచిత శిక్షణ అందజేస్తున్న పీడీ నాగేశ్వరరావును ఈ సందర్భంగా ఇసాక్ సత్కరించారు ఈ కార్యక్రమంలో అంజన్ శిక్షణ పొందుతున్న క్రీడాకారులు పాల్గొన్నారు.

గోలి లక్ష్మమ్మ మృతి బాధాకరం.

నడిగూడెం మే 29 (విజన్ ప్రభ)

:నడిగూడెం ::గోలి లక్ష్మమ్మ మృతి బాధాకరమని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోనే బృందావనపురం గ్రామ మాజీ ఎంపీటీసీ గోలి సునీత అత్త గోలి లక్ష్మమ్మ మృతి చెందడంతో శుక్రవారం కోదాడ మాజీ శాసనసభ్యులు

బొల్లం మల్లయ్య యాదవ్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, మండల సమన్వయకర్త అనంతల ఆంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి శీను, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసాని ఉపేందర్, వార్డు సభ్యులు కంభంపాటి నాగేశ్వరరావు, పుట్టా సీతయ్య,మేకల వీరబాబు, ఎస్కే జలీల్, ఎండి రఫీ, తదితరులు పాల్గొన్నారు.

వాయిలసింగవరం గ్రామంలో ఘనంగా మాజీ సర్పంచ్ కీశే గద్దెరామారావు 11 వ వర్ధంతి వేడుకలు

అనంతగిరి మే 29 (విజన్ ప్రభ)

అనంతగిరి మండల పరిధిలోని వాయిల సింగవరం గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయం దగ్గర గ్రామ మాజీ సర్పంచ్ కీశే గద్దె రామారావు 11వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈసందర్భంగా కీశే గద్దె రామారావు విగ్రహానికి గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మరియు కీశే గద్దె రామారావు కుమారుడు యస్వీ విద్యాసంస్థల వైస్ చైర్మన్ గద్దె రఘు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కేశే గద్దె రామారావు 11వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ తెలుగు రైతుసంఘం ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు గద్దె వెంకటేశ్వరరావు వంకాయలపాటి నరసింహరావు పీ ఏ సి ఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు గ్రామపెద్దలు కొల్లు సుబ్బారావు చుండూరు మురళి కంటు చిన నాగేశ్వరరావు గుండ్లపల్లి వెంకన్న గద్దె మురళి దాములూరి మురళి హనుమంతు లక్ష్మి నరసింహరావు నలమాద లింగయ్య చుండూరు కృష్ణారావు రామారావు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

అనంతగిరి గ్రామ రైతులు జీవన ఉపాధి చేసుకునే కూలీలు ఆవేదనతో తాసిల్దార్ కి వినతిపత్రం

అనంతగిరి మే 29 (విజన్ ప్రభ)

అనంతగిరి: గ్రామనివాసులు శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో ఎస్సీ కాలనీ కి చెందిన గ్రామస్తులు రైతులు మరియు జీవన ఉపాధి చేసుకొనే కూలీలు శుక్రవారం తాసిల్దారి కార్యాలయంలో వారి సమస్యలకు పరిష్కారం కొరకు అనంతగిరి తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో రైతులు జీవనోపాధి చేసుకునే కూలీలు మాట్లాడుతూ అనంతగిరి గ్రామం ఎస్సీ కులానికి చెందిన మేము గత 40 సంవత్సరాలుగా సర్వే నెంబర్ 860 బండకు ఆనుకొని మాకు వ్యవసాయ భూములు ఉన్నాయి మా పంట కోత కాలంలో పండిన పంటను వాటి నుండి వచ్చిన ధాన్యాన్ని 860 సర్వే నెంబర్ గల బండమీద కల్లాలుగా మార్చుకొని మా ధాన్యాన్ని ఆరబెట్టుకుంటాము మరియు మా పంట పొలాలకి వెళ్లాలన్న తిరిగి రావాలన్నా సర్వేనెంబర్ 860 ఇదే బండ మీద నుండి దారిఉన్నది

అదే రీతిగా అనంతగిరి గ్రామానికి సీనరేజీ కడుతూ 40 సంవత్సరాలుగా గృహ నిర్మాణాలకు ఉపయోగించే రాయి మెటీరియల్ ను కూలీలమైన మేము కొట్టుకొని జీవిస్తున్నాము కావున మా జీవన ఉపాధి దెబ్బతీయకుండా మా రైతులకు పంట పొలాలకు దారి మార్గం లేకుండా ఇట్టి బండమీద ఎటువంటి నిర్మాణాలు జరగకుండా మా రైతులకు మరియు జీవన ఉపాధి చేసుకునే మా కూలీలకు మా గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని కోరినారు

పెద్దిలో అప్పలసూరిగా జగపతిబాబు



అప్పలసూరిగా 'పెద్ది'లో తన నటనతో ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు నటుడు జగపతి బాబు . రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జగపతిబాబు తన కెరీర్ గురించి మాట్లాడారు. మన కష్టానికి తగిన ఫలితం కచ్చితంగా లభిస్తుందన్నారు. సినిమా రంగంలో ఉన్నంత ఆనందం నాకు ఇంక ఎందులోనూ కనిపించదు. ఇందులో ఏదైనా సాధ్యమవుతుంది. సహజంగా నా జీవితంలో ప్రతిదీ ఆలస్యంగా వస్తుంది. కెరీర్‌లో కూడా మొదట ఫ్లాప్‌ల నుంచి హిట్‌లకు వచ్చాను. అందుకే పరాజయాలను పెద్దగా పట్టించుకోను. ఏదో ఒకరోజు విజయం తప్పక వస్తుంది నమ్ముతా. జీవితం మన అంచనాలకు అందదు. తర్వాత ఏం జరుగుతుందో ఎవరికీ తెలీదు. కానీ, ప్రతి ఒక్కరికి కష్టాలు కామన్‌గా ఉంటాయి. నేనూ ఎన్నో కష్టాలు పడ్డాను. ఇలా జరిగిందేంటని ఎప్పుడూ బాధపడలేదు. వాటి నుంచి ఏదో కొత్త పాఠం నేర్చుకున్నాను. కష్టానికి తగిన ప్రతిఫలం వస్తుందని ఎప్పుడూ నమ్ముతాను. బాధ వెనక సంతోషం కచ్చితంగా ఉంటుంది. నేను 2011 నుంచి 2013 వరకు ఎంతో బాధ అనుభవించా. దానికి తగిన సంతోషం ఇప్పుడు వచ్చింది. నా టైమ్ ఇప్పుడు స్టార్ట్ అయింది అనుకుంటున్నా అని జగపతి బాబు అన్నారు. సినిమాల విషయంలో ఎప్పుడూ ఒత్తిడికి గురి కాలేదని జగపతి బాబు ఈ సందర్భంగా తెలిపారు. ఫ్యామిలీ ఇష్యూ కాకుండా ఇంకా దేనిని పెద్ద సమస్యగా తీసుకోనని అన్నారు. 'పెద్ది'లో తనకు, రామ్ చరణ్‌కు మధ్య ఉండే బంధం అందరికీ నచ్చుతుందన్నారు. చరణ్ అన్ని సినిమాలకు కష్టపడతారని.. ఈ చిత్రంలో శరీరాకృతిని మార్చుకోవడం కోసం మరింత ఎక్కువ శ్రమించారని చెప్పారు.

జానపద కథతో 'శక్తి శాలినీ'

'స్త్రీ', 'ముంజ్యా' లాంటి పలు విజయంతమైన చిత్రాలను నిర్మించిన మడాక్ ఫిల్మ్స్ హారర్ కామెడీ యూనివర్స్‌లో భాగంగా రాబోతున్న తదుపరి చిత్రం 'శక్తి శాలినీ'. 'సైయారా' విజయంతో సినీప్రియుల్ని మురిపించిన కథానాయిక అనీత్ పడ్డా ఈ సినిమాలో ప్రధానపాత్రలో నటిస్తుంది. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఇప్పటికే ఈ చిత్రంలో ఆమె ద్విపాత్రాభినయంలో కనిపించనుందని ఎప్పట్నుంచో ప్రచారం జరుగుతుంది. తాజాగా ఈ సినిమా జానపద కథ నేపథ్యంలో రూపొందుతుందని తెలిసింది. "బెంగాలీ పురాణాలలోని ఒక జానపద కథాంశాన్ని ఆధారంగా చేసుకుని ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా భారీ క్లైమాక్స్ ఘట్టాల చిత్రీకరణను కూడా పూర్తి చేశారు. ఈ చిత్రం శక్తి, శాలినిల మధ్య రివెంజ్ డ్రామాగా రూపొందుతుంది. అనీత్ ఇందులో శక్తి అనే రక్షకురాలిగా, ప్రతీకారం తీర్చుకోవాలనే శాలినీ అనే ఆత్మగా ద్విపాత్రాభినయం చేస్తోంది. ఇందులో ఈ రెండు పాత్రల మధ్య జరిగే ఘర్షణ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంద"ని బాలీవుడ్ వర్గాల సమాచారం. ఈ చిత్రంతో పాటు మోహిత్ సూరి దర్శకత్వంలో అహాన్ పాండే సరసన ఓ చిత్రంలో నటిస్తోంది అనీత్.

జాసన్ సంజయ్ దర్శకుడిగా సిగ్మా

తమిళనాడు సీఎం, తమిళగ వెట్రి కజగం పార్టీ అధినేత విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మొదటి సినిమా 'సిగ్మా' విడుదల తేదీ తాజాగా ఖరారైంది. వైవిధ్యమైన పాత్రలతో మెప్పిస్తున్న టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ మరియు ఫరియా అబ్దుల్లా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ హై-ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం జులై 31న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలోకి రానుంది. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎ. సుబాస్కరన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మైండ్ గేమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తుండగా, ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మనం కోల్పోయిన దాన్ని తిరిగి అదే స్థానంలో వెతుక్కోవడం, దానికోసం ఎంత మూల్యం చెల్లించాల్సి

వచ్చింది అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని చిత్ర యూనిట్ పేర్కొంది. కెనడాలోని టొరంటో ఫిల్మ్ స్కూల్‌లో ఫిల్మ్ మేకింగ్ కోర్స్ మరియు లండన్‌లో స్క్రీన్‌రైటింగ్ పూర్తి చేసిన జాసన్ సంజయ్, తన తండ్రి స్టార్ ఇమేజ్‌తో సంబంధం లేకుండా ఒక వైవిధ్యమైన కథాంశంతో మెగా ఫోన్ పట్టడం పరిశ్రమలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్ మరియు పోస్టర్లు సినిమాపై అంచనాలను భారీగా పెంచేశాయి. ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్ తెలుగు మరియు తమిళ భాషల్లో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు రానుంది.

చిరు చిత్రంలో నివేద?

'మెంటల్ మదిలో', 'బ్రోచేవారెవరురా' లాంటి విజయవంతమైన చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి నివేదా పేతురాజ్. వ్యక్తిగత కారణాలతో మూడేళ్లుగా తెరకు దూరంగా ఉన్న ఈ నాయిక ఇప్పుడు సినీప్రియుల్ని తిరిగి పలకరించేందుకు సిద్ధమవుతోంది. ఆమె ఇప్పటికే తెలుగులో వెంకటేశ్ 'ఆదర్శ కుటుంబం'లో ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిసింది. కాగా, ఇప్పుడామె మరో క్రేజీ సినిమాలోనూ భాగమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం చిరంజీవి కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో ఓ చిత్రం ముస్తాబవుతున్న సంగతి తెలిసిందే. కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. అనస్వర రాజన్ ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఇటీవలే చిత్రీకరణ ప్రారంభించుకున్న ఈ సినిమాలో నివేదా ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. తనిప్పటికే సెట్స్‌లోకి అడుగు పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. మాస్ అంశాలతో నిండిన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో చిరుకి కుమార్తెగా అనస్వర కనిపించనుంది. ఈ చిత్రానికి తమన్ సంగీతమందిస్తుండగా.. విజయ్ కార్తీక్ కన్నన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

దేవిశ్రీతో ప్రయాణం ముగిసినట్లేనా?

టాలీవుడ్ దర్శకుడు సుకుమార్- సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'ఆర్య'తో మొదలైన వీరి ప్రయాణం 'రంగస్థలం', 'పుష్ప' వంటి ఇండస్ట్రీ హిట్స్ వరకు చేరి తెలుగు సినీ పరిశ్రమలో ఓ ప్రత్యేకమైన ముద్ర వేసింది. సుకుమార్ సినిమాలకు దేవిశ్రీ ఇచ్చిన సంగీతం అనేక సందర్భాల్లో సినిమాకే హైలైట్‌గా నిలిచింది. అందుకే ఈ కాంబోకు అభిమానుల్లో ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది. ఇప్పటివరకు తన సినీ కెరీర్‌లో సుకుమార్ పూర్తి స్థాయిలో దేవిశ్రీ ప్రసాద్‌తోనే ప్రయాణించడం విశేషం. వీరిద్దరి మధ్య ఉన్న అండర్‌స్టాండింగ్, కథను సంగీతంతో మరింత ఎమోషనల్‌గా ఎలివేట్ చేసే తీరు ప్రేక్షకులను ఎప్పటికప్పుడు ఆకట్టుకుంది. అయితే ఇటీవల కాలంలో ఈ క్రేజీ కాంబినేషన్‌కు బ్రేక్ పడే అవకాశాలున్నాయంటూ ఫిలిం నగర్‌లో జోరుగా చర్చ సాగుతోంది. ముఖ్యంగా 'పుష్ప-2' నిర్మాణ సమయంలో ఇద్దరి మధ్య కొన్ని విభేదాలు తలెత్తినట్లు ప్రచారం జరిగింది. సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాలకు దేవిశ్రీ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ విషయంలో సుకుమార్ పూర్తిగా సంతృప్తి చెందలేదని, అందుకే కొన్ని భాగాలకు ఇతర సంగీత దర్శకుల సహాయం తీసుకున్నారనే టాక్ ఇండస్ట్రీలో వినిపించింది. ఈ పరిణామం దేవిశ్రీ ప్రసాద్‌ను అసంతృప్తికి గురిచేసిందని, ఆ బాధను ఆయన ఓ ఈవెంట్‌లో పరోక్షంగా వ్యక్తం చేశారనే చర్చ కూడా జరిగింది. ఇప్పుడు అదే చర్చ మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా సుకుమార్ తెరకెక్కించబోయే తదుపరి భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు దేవిశ్రీ ప్రసాద్ స్థానంలో కొత్త సంగీత దర్శకుడిని తీసుకోబోతున్నారనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇదే సమయంలో దేవిశ్రీ ప్రసాద్ 'ఎల్లమ్మ' సినిమాతో హీరోగా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించబోతుండటం కూడా ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చింది.

క్రైమ్ థ్రిల్లర్‌గా మరీచిక

సంజయ్ అలియాస్ సంజు (విరాజ్ అశ్విన్) ఓ కెఫేని నిర్వహిస్తుంటాడు. అతణ్ని వెంకట లక్ష్మి (అనుపమ పరమేశ్వరన్) ప్రేమిస్తుంది. ఎప్పుడూ అతని కెఫే చుట్టూ తిరుగుతుంటుంది కానీ, తన మనసులోని ప్రేమని మాత్రం వ్యక్తం చేయలేక సతమతమవుతుంది. ఇంతలో వెంకట లక్ష్మికి లండన్ నుంచి వచ్చిన మరీచిక (రెజీనా కసండ్రా) పరిచయమవుతుంది. వెంకటలక్ష్మి కారణంగానే సంజుకి పరిచయం అవుతుంది మరీచిక. ఆ ఇద్దరి మధ్య తక్కువ సమయంలోనే సాన్నిహిత్యం పెరుగుతుంది. ఒకరినొకరు ప్రేమించుకుంటారు. ఊహించని రీతిలో ఆ ఇద్దరి ప్రేమకు వెంకటలక్ష్మి కూడా సాయం చేస్తుంది. కానీ, అంతలోనే సంజుని మరీచిక దారుణంగా చంపేస్తుంది. కళ్లారా ఆ హత్యని చూసిన వెంకటలక్ష్మి పోలీస్‌స్టేషన్‌కి చేరుకుని ఫిర్యాదు చేస్తుంది. అసలింతకీ ప్రేమించిన సంజుని మరీచిక ఎందుకు హత్య చేసింది? అసలు మరీచిక ఎవరు? సంజూపై ఉన్న ప్రేమతో వెంకటలక్ష్మి ఏం చేసింది? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవల్సిందే. ప్రేమ, ద్రోహం, ప్రతీకారంతో ముడిపడిన కథ ఇది. పేరుకు తగ్గట్టే ఎండమావుల్ని గుర్తు చేస్తుంటాయి ఇందులోని సంఘటనలు, పాత్రలన్నీ! సున్నితమైన ఓ

ముక్కోణపు ప్రేమకథలా ప్రారంభమయ్యే సినిమా ఆ తర్వాత అనూహ్యమైన మలుపులతో ఓ క్రైమ్ థ్రిల్లర్‌గా మారిపోతుంది. ప్రధానమైన మూడు పాత్రలూ ఏది నిజం, ఏది అబద్ధం అనే ఉత్కంఠని రేకెత్తిస్తాయి. ఓ థ్రిల్లర్ కథని ప్రేమతో ముడిపెడుతూ రాసుకున్న తీరు ఆసక్తికరంగానే అనిపిస్తుంది. తెరపైన కథ చెప్పే విధానంలో ఎప్పటికప్పుడు మెరుపు వేగంతో మార్పులు చోటు చేసుకుంటాయి. కానీ, ఆ విషయంలో దర్శకుడు పాత పద్ధతుల్నే అనుసరించినట్టు ఈ సినిమా రుజువు చేస్తుంది. ఎ÷-లాష్‌బ్యాక్‌లో వెంకటలక్ష్మి పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేసేవరకూ కథ ఊపందుకోదు. అప్పటివరకూ సన్నివేశాలు ఎలాంటి అనుభూతిని పంచకుండా అలా సాగుతూనే ఉంటాయి. హాస్యం, ప్రేమకథల్లోని సంఘర్షణ, కెమిస్ట్రీ తెరపై కనిపించవు. విరామ సన్నివేశాల నుంచే సినిమా కాస్త ఆసక్తిని రేకెత్తిస్తుంది. ద్వితీయార్థంలో వచ్చే మలుపులు సినిమాకి ప్రధాన ఆకర్షణ. అసలేది నిజమనే ఉత్సుకత రేకెత్తిస్తుంది. దర్శకుడు లాజిక్స్ గురించి పట్టించుకోనేలేదు. ఫిర్యాదు చేయడానికి వెళ్లిన వ్యక్తులు ఏ కథ చెబితే అది పోలీసులు విని అక్కడిక్కడికే కేసుపై ఓ నిర్ణయానికొచ్చేస్తుంటారు. ఆ కేసులో ఉన్న వ్యక్తుల్ని, పరిసరాల్ని కనీసం ఆరా తీయడం కానీ, వివరాలు తెలుసుకోవడం కానీ కనిపించదు. దాంతో తెరపై జరిగే తతంగం అంతా నాటకీయంగానే అనిపిస్తుంది . మొత్తంగా ఈ కథలో థ్రిల్ ఉంది కానీ, తెరపైకి దాన్ని ఇంకాస్త బలంగా చూపించివుంటే బాగుండేది.